క్లుప్తంగా

మొక్కల సంరక్షణలో భాగస్వాములవ్వండి



వీపనగండ్ల: మొక్కల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే వాతావరణ సమతౌల్యం ఏర్పడుతుందని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ వన మహోత్సవంలో భాగంగా సహోద్యోగులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. మండలంలో గ్రామ పంచాయతీల వారీగా నిర్ధారించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ శేకర్‌గౌడ్, కస్తూర్బా పాఠశాల ఎస్‌ఓ అరుణ, పంచాయతీ కార్యదర్శి నరేష్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు సుగుణాబాయి, ఎల్లమ్మ, మహేశ్వరి, సువర్ణ, ఏఎన్‌ఎం రామచంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: ప్రకృతి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని పాంరెడ్డిపల్లి శివారులోని ధ్యాన మందిరంలో గురువారం వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు. వాతవరణంలోని కాలుష్యం నివారించాలంటే మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ నరసింహులు, ఈసీ రఘు తదితరులు పాల్గొన్నారు

మాసశివరాత్రి పూజలు



కొత్తకోట రూరల్: మాస శివరాత్రిని పురస్కరించుకొని పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి శివారులో వైరాలగుట్టపై వెలసిన శివాలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పంచామృత అభిషేకం, పుష్పాలంకరణ, బిల్వ పత్ర పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, గ్రామం సస్యశ్యామలం కావాలని స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడంతో పాటు అన్నదానం చేశారు. పూజలో లక్ష్మణ్‌గౌడ్, యాదవరెడ్డి, చెన్నారెడ్డి, రాఘవేందర్, దత్తాత్రేయరెడ్డి, బుచ్చిరెడ్డి, రామన్‌గౌడ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి సన్మానం



కొత్తకోట రూరల్: ఎంపీపీ గుంత మౌనిక పదవీకాలం ముగిసిన సందర్భంగా గురువారం కొత్తకోట మండల పరిషత్ కార్యాయంలోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశ మందిరంలో కార్యాలయ సిబ్బంది, ఎంపీటీసీలు గుంత మౌనిక దంపతులను పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో అందరిని కలుపుకొని మండల అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, ఎంపీటీసీలు చిట్టెమ్మ, లక్ష్మణ్‌నాయక్, పద్మమ్మ, శేశిరెడ్డి, శైలజ, రంగారెడ్డి, లక్ష్మీ, కోఆప్షన్ సభ్యుడు అల్లబాష, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు..



ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గురువారం టీఎస్‌ఎస్‌ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్‌గౌడ్ సన్మానించారు. ఈ సంవత్సరం వచ్చిన ఫలితాల్లో కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రశాంతి ఎంపీసీ మ్యాథ్స్‌లో 75కు గాను 75 మార్కులు సాధించిందన్నారు. అదే విధంగా బైపీసీలో బొటానీలో రజిత 60 కి 60 మార్కులు, సీఈసీలో అనిత 500 లకు 400 ల మార్కులు, సీఈసీ మొదటి సంవత్సరంలో మౌనిక 400 కు 395 మార్కులు సాధించారని తెలిపారు.

స్వామి వివేకానందకు ఘన నివాళి



వనపర్తిటౌన్: స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో ఉన్న వివేకనంద విగ్రహానికి ఏబీవీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ మాట్లాడుతూ.. భారతదేశాన్ని జాగృతమం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్‌లో యోగా, వేదాంత శాస్త్రం, తన ఉపన్యాసాల ద్వారా స్వామి వివేకానంద దేశ ఖ్యాతిని పెంచాడని చెప్పారు. కార్యక్రమంలో శివ, దేవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారుల పాలన షురూ



ఆత్మకూర్‌లో ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది

ఆత్మకూర్: పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల ప్రత్యేకాధికారులు నిత్యం గ్రామాల్లో పర్యటించి, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా జీసీడీఓ బీరం సుబ్బారెడ్డి అన్నారు. ఎంపీపీ, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల పదవీ కాలం ముగియడంతో గురువారం నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. ఆత్మకూర్ మండల ప్రత్యేకాధికారిగా సుబ్బారెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా కార్యదర్శులు, సిబ్బందితో మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, గ్రామస్తులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ నర్సింగ్‌రావు, కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

పెద్దమందడి ప్రత్యేక అధికారిగా వేణుగోపాల్

కొత్తకోట రూరల్: పెద్దమందడి ఎంపీపీ రఘుప్రసాద్ పదవీ కాలం ముగియడంతో మండల ప్రత్యేక అధికారిగా జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్‌కు ఎంపీడీఓతో పాటు కార్యాలయ సిబ్బంది పూలమొక్క ఇచ్చి అభినందనలు తెలిపారు.

శ్రీరంగాపురం ప్రత్యేక అధికారిగా సుషిత

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారిణి సుషిత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు ఎంపీడీఓ రవీంద్ర, ఎంపీఓ రాజు, సీనియర్ అసిస్టెంట్ పరమేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికారు.

ప్రత్యేక అధికారిగా శ్రీనివాసులు

ఖిల్లాఘనపురం: మండల ప్రత్యేక అధికారిగా డీటీడీఓ ఎం.శ్రీనివాసులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎంపీపీ, ఎంపీటీసీల ఐదేళ్ల పదవి కాలం పూర్తి కావడంతో వారి స్థానంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు చర్యలు తీసుకుంది. అందులో భాగంగా గురువారం మండల ప్రత్యేక అధికారిగా డీటీడీఓ ఎం.శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టడంతో ఆయనను ఎంపీడీఓ కార్యాలయం అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శాలువాలతో సన్మానించారు.



ఖిల్లాఘనపురంలో..



పెద్దమందడిలో..



శ్రీరంగాపురంలో..

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న హిందూవాహిని కార్యకర్తలు

పెబ్బేరు రూరల్: రాహుల్‌గాంధీ హిందువులపై పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా హిందూవాహిని వనపర్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువ ప్రముఖ్ చింతకాయల సురేష్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ నాటకీయంగా హిందువలపై మాటల దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. హిందూ సమాజం ఎప్పుడూ శాంతి మార్గంలోనే ఉందని, విపక్షనేత హోదాలో రాహుల్ తనని తాను నిరూపించుకునేందుకు ఈ వ్యాఖ్యలు చేశారని ఎద్దేవా చేశారు. స్వాతంత్రం అనంతరం నుంచి కాంగ్రెస్ పార్టీ హిందువులపై వివక్ష చూపుతూనే ఉందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన హిందూవాహిని కార్యకర్తలు గౌని వేమారెడ్డి, కంచ ఆంజనేయులు, వేణు, రంగన్నగౌడ్, దిలీప్‌కుమార్, సంజీవరెడ్డి, మద్దిలేటి, రాఘవేంద్ర, సాయికృష్ణ, శ్రీకాంత్, తిరుపతి, చందు, రాజు, పరమేష్, మల్లేష్, శివకుమార్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ మహిళా మోర్చ నాయకులు

ఖిల్లాఘనపురం: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధమ్మ అన్నారు. ఈ విషయమై గురువారం మండల మహిళా నాయకురాళ్లతో కలిసి ఖిల్లాఘనపురం తహసీల్దార్ పాండునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.2,500 చెల్లించాలని కోరారు. ఆరు నెలల బకాయిలతో కలిపి వెంటనే చెల్లించాలన్నారు. నవ వధువులకు ఇస్తామన్న తులం బంగారు ఇవ్వాలని, 18 ఏళ్ల నిండిన ఆడపిల్లలు కళాశాలలకు వెళ్లేందుకు స్కూటీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన మహిళలకు రూ.4వేల పింఛన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర జాయింట్ కోశాధికారి జ్యోతి, కార్యవర్గ సభ్యురాలు అలివేలమ్మ, కార్యదర్శి కవిత, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు ఈదమ్మ, జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబుగౌడు, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

మహావీరుల పోరాటాలు మరువలేనివి



జిల్లా కేంద్రంలో అల్లూరి, దొడ్డి కొమురయ్య చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న కవులు, నాయకులు

వనపర్తి టౌన్: మహావీరుల పోరాటాలు, వారి జీవిత చరిత్ర ఎన్నటికీ మరువలేనివని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని, దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని టీజేఏసీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారామ్‌ప్రకాశ్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం వీరమరణం పొందాడని, బ్రిటీష్ పాలనపై తిరుగుబాటులో బ్రిటీషర్లపై పోరాడి వీర మరణం పొందిన అల్లూరి సీతారామరాజుల పోరాటాలు నేటి యువతకు స్ఫూర్తినిస్తాయన్నారు. కార్యక్రమంలో కవులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహాశర్మ, గంధం నాగరాజు, మండ్ల దేవన్ననాయుడు, బాలేమియా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: సీపీఎం జిల్లా కార్యాలయంలో గురువారం దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎండీ జబ్బార్, పుట్ట ఆంజనేయులు, బాల్‌రెడ్డి, మేకల ఆంజనేయులు, రాజు, కృష్ణయ్య, బాల్యానాయక్, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో అల్లూరి సీతారామరాజు, మాజీ ప్రధాని గుల్జారీలాల్ జయంతి, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకటయ్య వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో వారి చిత్రపటాలు ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణయ్యగౌడ్, వడ్డెర భూమయ్య, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం: కేసు నమోదు

పాన్‌గల్: మండలంలో డిగ్రీ విద్యార్థి అదృశ్యమైన ఘటనపై గురువారం కేసు నమోదైనట్లు ఎస్‌ఐ కళ్యాణ్‌రావు తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రేమద్దులకు చెందిన కటిక సాయికిరణ్ జిల్లా కేంద్రంలోని డబ్ల్యూసీఎం కళాశాలల్లో డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షలు రాసిన అనంతరం గత నెల 24వ తేదీన ఇంటి నుంచి వెళ్లి ఇప్పటికీ తిరిగిరాలేదు. బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. వారి ఇంట్లో కొన్ని రోజులుగా సోదరి వివాహం గురించి ఇంట్లో చర్చించే క్రమంలో తల్లిదండ్రులతో వాగ్వివాదం జరిగిందని, ఆ విషయాన్ని మనుస్సులో పెట్టుకొని ఇంటి నుంచి వెళ్లిపోయాడని కుటుంబ సభ్యులు గురువారం స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు



పాన్‌గల్: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు అన్నారంతండా అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్లు, రికార్డులు, కేంద్రాల్లోని కంది పప్పు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచాలని సూచించారు. కేంద్రాల ద్వారా పంపిణీ చేసే పౌష్టికాహారం పంపిణీ చేయాలని ఆదేశించారు. కొన్ని కేంద్రాలను మధ్యాహ్నం వరకు మూసి వేస్తున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని, అలాంటి కేంద్రాల సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఇందిరమ్మ, మాధవి పాల్గొన్నారు.

గురుకులాల్లో కనీస వసతులు కల్పించాలి



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

కొత్తకోట: ప్రభుత్వం గురుకుల పాఠశాలలో అమలు చేసే కామన్ టైం టేబుల్ రద్దు చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ ఆధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల సైదులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలు జోసెఫ్ డిమాండ్ చేశారు. గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతూ కనీస వసతులకు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ నెల 2న విడుదల చేసిన టైం టేబుల్‌లో విద్యార్థులు 5గంటలకు లేచి 6 గంటల వరకు కాలకృత్యాలు తీర్చుకోవాలని సూచించారన్నారు. వందల మంది విద్యార్థులు ఉండే గురుకులాల్లో మరుగుదొడ్లు, బాత్రూంలు అవసరమైనన్ని అందుబాటులో లేవన్నారు. గంట వ్యవధిలో అంతమంది విద్యార్థులు కాలకృత్యాలు, స్నానాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి గతంలో మాదిరిగానే ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బోధన తరగతులు నిర్వహించుకునే విధంగా టైం టేబుల్ మార్చాలని కోరారు. ఈ మేరకు కొత్తకోట సమీపంలోని వీపనగండ్ల గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ ఆంజనేయులు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ ఫాతిమా, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపేందర్, రవికుమార్, జ్యోతిర్మయి, శివకుమారి, లలిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



మాట్లాడుతున్న సత్యశీలారెడ్డి

గోపాల్‌పేట: ఖిల్లాఘనపురం మండలంలోని కర్నె తండాలో బుధవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఆయన అనుచరులు ప్రొటోకాల్ పాటించకపోవడాన్ని ఉమ్మడి గోపాల్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సత్యశీలారెడ్డి ఖండించారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ కర్నెతండాలో హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో శిలాఫలకంపై నియోజకవర్గ ఎమ్మెల్యే పేరు లేకుండా, సమాచారం ఇవ్వకుండా ప్రారంభించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఇదే కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మేఘారెడ్డి దొడ్డిదారిలో ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారని అంటుంటే క్రమశిక్షణా కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ప్రేక్షక పాత్ర వహించారని దుయ్యబట్టారు. డీసీసీ అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని పదవీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడి వ్యాఖ్యలు ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన ఏఐసీసీ అధిష్టానాన్ని ధిక్కరించడమే అవుతుందన్నారు. చిన్నారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దాడి చేసిన వ్యక్తులనే ఇప్పుడు వెంట తిప్పుకుంటూ పార్టీకి చెడ్డపేరు తెస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ శివన్న, ఉపాధ్యక్షుడు నాగశేషి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్, మేస్త్రీ బాలయ్య, శేఖర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

పాన్‌గల్: జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో గ్రామీణ ప్రాంతాల్లో తమ జీవితాలను పణ్ణంగా పెట్టి ప్రజల ఆరోగ్యం కాపాడుతున్న కార్మికలను ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రెగ్యూలర్‌గా వేతనాలు అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యలను గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. చాలా గ్రామ పంచాయితీల్లో నాలుగు, ఐదు నెలలకు పైగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు కుటుంబ పోషణ, పిల్లల చదువుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. కార్మికులకు సబ్బులు, నూనెలు, యూనిఫాం, బూట్లు, గ్లౌజులు అందించాలని, అర్హులైన వారికి ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 51ను సవరించాలని, కనీస వేతనం రూ.26వేలు వంటి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై ఫోన్‌లో జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తితో మాట్లాడి సమస్యలను వివరించారు. వారం రోజుల్లో పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హామీ నెరవేర్చకుంటే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్లయ్య, రంగస్వామి, సురేష్, బాలస్వామి, మద్దిలేటి, కిషన్ నాయక్, అర్జునయ్య, చంద్రశేఖర్, రాములమ్మ, దేవమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే

కొల్లాపూర్: పట్టణంలోని 6వ వార్డులో గురువారం మిషన్ భగీరథ పథకంలో భాగంగా అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యానాగరాజు సర్వేలో పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా అని ఇంటి యజమానులను అడిగి తెలుసుకున్నారు.

రైతుల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం




ఖిల్లాఘనపురం: రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా పథకం అమలు కోసం రైతుల నుంచి అభిప్రాయ సేకరణ నిర్వహిస్తుందని ప్రత్యేక అధికారి ప్రసాదరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో రైతు భరోసా, రైతు బంధు పథకంపై రైతుల నుంచి అభిప్రాయాల సేకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ 10 ఎకరాలలోపు రైతులకు ఎకరాకు రూ.15 వేల ఇవ్వాలని ఎక్కువ మంది రైతులు తమ అభిప్రాయాలు తెలిపారున్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ మురళీధర్ రెడ్డి, ఏఓ మల్లయ్య, డైరెక్టర్ కృష్ణయ్యగౌడు, సత్యశీలారెడ్డి, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వర్గీకరణ సాధించడమే లక్ష్యం

ఆత్మకూర్: ఏ, బీ, సీ, డీ వర్గీకరణ సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు అజ్జపాగ లక్ష్మణ్, మండల అధ్యక్షుడు దండు శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని తిప్డంపల్లిలో ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు. ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించేందుకు మందకృష్ణ ఆదేశాల మేరకు గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాస్కర్, కృష్ణయ్య, బాలకొండ, మురళి, విష్ణు, శేఖర్, గట్టన్న, కుర్మన్న, తిరుపతి, వెంకటేష్, చంద్రయ్య, రమేష్, ఆంజనేయులు, మన్యం తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: ఎమ్మార్పీఎస్‌తోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని మండల అధ్యక్షుడు గౌరిపాగ లక్ష్మయ్య అన్నారు. గురువారం ఆయన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 ఏళ్లు పూర్తవుతుందని, మందకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సీల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసినట్లు తెలిపారు. ఈ నెల 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు మల్లేష్, యాదయ్య, తిర్పతయ్య, రాంచంద్రయ్య, రాముడు, నర్సింహ్మ, చంద్రయ్య, తిరుమలయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

‘నీట్’ పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి



అమరచింతలో రాస్తారోకో చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

వనపర్తిటౌన్: మోదీ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని, పేపర్ లీక్‌లు, స్కాంలు, పరీక్షల రద్దు అంతర్జాతీయంగా దేశ పరువును తీశారని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆది, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు చరణ్ ఆరోపించారు. ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌యూ, ఎన్‌ఎస్‌యూఐ సంయుక్త సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో ధర్నా చేశారు. కార్యక్రమంలో శివనాయక్, మల్లేష్, భరత్, సాయి, మహేష్, వెంకటేష్, రమేష్, వంశీ, రమేష్, చరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: నీట్ పరీక్ష లీక్, ఫీజుల నియంత్రించాలని కోరుతూ గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మండలంలో విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు రేమద్దుల, బుసిరెడ్డిపల్లిలో విద్యా సంస్థలు బంద్ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. బంద్‌కు సీపీఎం మద్దతు ప్రకటించింది. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్, అశోక్, శివ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి మదుగం రామకృష్ణ, నవీన్, నిరంజన్, దామోదర్, అశోక్, శ్రీకాంత్, శేఖర్, లోకేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: కేంద్ర ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని, పరీక్ష రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి రాజవర్ధన్, వరుణ్, సిద్ధు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ, ఎన్‌ఎస్‌యూఐ, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నరేష్, శివనాయక్, వెంకటేష్, ఎత్తం చరణ్, వంశీ, భానుప్రకాష్, అశోక్, లింగస్వామి, అరవిందు, జశ్వంత్, మహేష్, యుగేందర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్: నీట్ 2024 పరీక్షల్లో జరిగిన అక్రమాలను సీబీఐ, సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమంలో భాగంగా రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో వినయ్, అవినాష్, రమేష్, చరణ్, సంతోష్, రాకేష్, తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరచింత: విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్‌తో పాటు రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ, అజయ్, అవినాష్, రాఘవేంద్రం, సంతోష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.